GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 81 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 24-11-2024 | పేజీలు : 3

## మహాయుతి కూటమి
# చరిత్రాత్మక విజయం

**టీ మీడియా, నవంబర్. 23,ఢిల్లీ:**



మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలనలు గెలిచాయని.. ప్రజల అభివృద్ధి, అభ్యున్నతి కోసం మహాయుక్తి కూటమి ప్రభుత్వం ఇదే విధంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు.. జార?ండ్‌లో అధికారం దక్కించుకున్న ఇండియా కూటమికి ప్రధాని అభినందనలు చెప్పారు. బీజేపీ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతీ ఒక్క కార్యకర్తను చూసి గర్వపడుతున్నట్లు నరేంద్ర మోదీ వెల్లడించారు.



# మహాయుతిదే.. మళ్లీ అధికారం

- 288 సీట్లలో 228 స్థానాల్లో గెలుపు
- అజిత్, ఏక్‌నాథ్ షిండే పార్టీలకు రికార్డు విజయాలు
- కాంగ్రెస్.. దక్కింది 16 సీట్ల

**టి మీడియా, నవంబరు 23, ముంబై :**

మహారాష్ట్రలో మహాయుతి కూటమి సంచలన విజయం నమోదు చేసింది. ఊహించని విధంగా ఏకపక్షంగా గెలుపు సాధించి రెండోసారి అధికారం పీఠాన్ని కైవసం చేసుకుంది. తమదే గెలుపు అని ఆశలు పెట్టుకున్న ఎంవీఏ కూటమిని మరాఠా ప్రజలు తిరస్కరించారు. నామ మాత్రపు సీట్లకు పరిమితం చేసారు. కాంగ్రెస్ కు బాగా పట్టున్న విదర్భంలో హస్తం పార్టీకి రిక్తహస్తాలే మిగిలాయి. ఇక షుగర్ బెల్ట్ లో బిజెపి బలంగా ఉన్న శరద్ పవర్ ఎన్సీపికి చుక్కలు చూపింది.. ఇక ముంబైలోనూ, చుట్టు ఉన్న అర్బన్ ప్రాంతాలలో థాక్రే శివసేనకు ఎదురు దెబ్బలే తగిలాయి.. గతం కంటే ఎంవిఎ కూటమి 60 శాతం స్థానాలు తగ్గాయంటే బిజెపి హవా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ 149, శివసేన ఏక్‌నాథ్ షిండే పార్టీ 81, ఎన్?సీపీ అజిత్ పవార్ వర్గం 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్ 101, శివసేన-యూబీటీ 95, ఎన్?సీపీ-ఎస్పీ 86 స్థానాల్లో బరిలోకి దిగాయి. ఇక శనివారం కౌంటింగ్ జరుగుతుండగా..ఇప్పటి వరకు ప్రకటించిన ఫలితాల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ 132 చోట్ల, శివసేన షిండే పార్టీ 55 స్థానాలు, అజిత్ పవార్ ఎన్‌సీపీ 41 చోట్ల విజయం సాధించాయి. మొత్తమ్మీద బీజేపీ కూటమి 228 స్థానాల అధిక్యంలో కొనసాగుతోంది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్ 16, శివసేన-యూబీటీ 21, ఎన్?సీపీ-ఎస్పీ 10 స్థానాల్లో అధిక్యంలో ఉన్నాయి.. ఈ కూటమి 47 స్థానాలకు పరిమితం కానున్నట్లు ఓట్ల లెక్కింపు సరళిని బట్టి తెలుస్తోంది.. కాగా, ఎంఐఎం రెండు సీట్లలో పాగా వేసింది. మరో 11 చోట్ల ఇతరులు అధిక్యంలో కొనసాగుతున్నారు.

**మహాయతి విజయంలో..**

మహాయుతి విజయం వెనుక ఓబీసీ అంశం బలంగా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అదే విధంగా బీజేపీ నేతల ప్రచారంతో వారు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజల్లోకి వెళ్లాయి. సమిష్టిగా మహాయుతి నేతలు పని చేయటమే విజయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పక్కా వ్యూహాత్మకంగా మహారాష్ట్రలో మహుయుతి కూటమి అఖండ విజయం సాధించింది. 288 సీట్లున్న మహారాష్ట్ర అసెంబ్లీలో 220 పైగా స్థానాలు గెలుచుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలకు అనుగుణంగా కూటమి వ్యూహాత్మకంగా ప్రచారం సాగించింది. ఎన్నికల్లో గెలివాలంటే కీలకమైన మరాఠా, మహిళా, యువత, ఓబీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలతో పాటుగా మరిన్ని హామీలు ఇచ్చింది. ఆ హామీలే ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా పని చేసాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

**రైతు రుణ మాఫీ గేమ్ చేంజర్..**

ఎంవీఏ కూటమి హామీలిచ్చినా..అమలు చేస్తున్న మహాయుతి వైపే ప్రజలు మొగ్గు చూపించారు. మహుయుతి విజయం వెనుక ఈ ఎన్నికల్లో ఇప్పటికే అమలు చేస్తున్న లడ్‌కీ బెహన్ పథకం మొత్తాన్ని పెంచి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 15వందలుగా ఉన్న ఈ పథకం లబ్ది మొత్తం తాము అధికారంలోకి వస్తే 2, 100కి పెంచారు. ఈ పథకం కింద మహిళలకు మూడు నెలల మొత్తాన్ని ముందుగానే ఇచ్చారు. ప్రస్తుతం అందిస్తున్న వృద్ధాప్య పెన్షన్ రూ.15 వందల నుంచి రూ. 2,100కి పెంచుతామన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఈ ఎన్నికల్లో గేమ్ చేంజర్‌గా మారింది. ఇక.. రైతులకు షెట్కారీ సమ్మాన్ యోజన కింద ఏటా రూ.15వేలు ఇస్తామని కూటమి హామీ ఇచ్చింది. రైతులు, మహిళలతో పాటు విద్యార్థులకు హామీలు గుప్పించింది. విద్యార్థులకు 25లక్షల ఉద్యోగాలు, 10 లక్షల మంది విద్యార్థులకు నెలకు రూ.10వేల ఇస్తామన్న హామీలు పని చేసాయి.



## జార్ఖండ్‌లో ఇండియా
# కూటమి కే పట్టం

## అధికారంలో ఉండగా బొగ్గు స్కామ్

**టీ మీడియా, నవంబర్. 23, జార్ఖండ్:**

మహారాష్ట్రలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి తిరిగి,జార?ండ్‌లో మళ్లీ హేమంత్‌కే పట్టంకట్టారు ఓటర్లు. గత 24 ఏళ్ల రికార్డును హేమంత్ సర్కార్ బ్రేక్ చేసింది. ప్రతి ఐదేళ్లకు అక్కడ ప్రభుత్వాన్ని మార్చుతున్నారు ఓటర్లు. ఏ పార్టీ వరుసగా రెండోసారి అధికార పగ్గాలు సొంతం చేసుకోలేదు. అయితే ఈ సారి వరుసగా రెండోసారి అధికారాన్ని సొంతం చేసుకున్నారు.జార?ండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యాయి. అక్కడి ప్రజలు మళ్లీ హేమంత్ సోరెన్(జేఎంఎం) నేతృత్వంలోని ఇండియా కూటమికే పట్టం కట్టారు. దీంతో ఎలాగైనా అక్కడ అధికార పీఠాన్ని దక్కించుకోవాలన్న కమలనాథుల ఆశలు అడియాశలయ్యాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ఇప్పటి వరకు ఉన్న కౌంటింగ్ ట్రెండ్స్ మేరకు మొత్తం 81 అసెంబ్లీ స్థానాల్లో మ్యాజిక్ ఫిగర్‌నుదాటింది. అక్కడ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనావేశాయి. అయితే యాక్సిస్ మై ఇండియా మాత్రం ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అంచనావేసింది. ఇండియా కూటమికి 53 సీట్లు, ఎన్డీయేకి 25 సీట్లు దక్కే అవకాశముందని తెలిపింది.

కూటమికి అనుకూలించిన అంశాలు

జార?ండ్‌లో జేఎంఎం కూటమి విజయానికి రెండు అంశాలు కలిసొచ్చాయి. జేఎంఎం-కాంగ్రెస్ కూటమికి ఈ రెండు కూడా ఎన్నికల్లో బ్రహ్మాస్త్రాలుగా పనిచేశాయి. ఇందులో ఒకటి సీఎం మయ్యా యోజన కింద మహిళలకు నెలకు రూ.2వేల 500 సాయంతో పాటు.. హేమంత్ సోరెన్‌ను జైలుకు పంపడం కూడా ప్రజల్లో సెంటిమెంట్ రాజేసింది. దీంతో.. జేఎంఎం-కాంగ్రెస్ కూటమికి 51 సీట్ల మెజార్టీ ఇచ్చారు జార?ండ్ ప్రజలు.

**బొగ్గు స్కామ్‌లో అరెస్ట్**

ఈ ఏడాది జనవరి 31నజార?ండ్సీఎంగాఉన్నహేమంత్సోరెన్ ను ఈడీ బొగ్గు క్షేత్రాన్ని తనకు తాను కేటాయించుకున్న కేసులో ఢిల్లీలో అరెస్టు చేసి జైలుకు పంపింది. దీంతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేసి బాబాయ్ వరసైన చంపై సోరెన్ కు పగ్గాలు అప్పగించారు. సరిగ్గా ఆరు నెలల తర్వాత జూన్ లో హేమంత్ సోరన్ కు జార?ండ్ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీంతో ఆయన తిరిగి సీఎంగా పగ్గాలు స్వీకరించారు. ఈ ఆరు నెలల్లో హేమంత్ భార్య కల్పనా సోరెన్ రాష్ట్రమంతా తిరిగి సానుభూతి పోగేశారు. తన భర్తను అకారణంగా అరెస్ట్ చేశారంటూ బిజెపిని ఎండగట్టారు అమె. దీంతో జేఎంఎంకు భారీ గెలుపు లభించింది. బీజేపీకి ఓటమినీ మిగిల్చింది.

**చంద్రబాబు అరెస్ట్ తో**

గతేడాది ఇదే తరహాలో ఏపీ స్కిల్ స్కాం కేసులో అప్పటి విపక్ష నేత చంద్రబాబును జగన్ సర్కార్ అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టింది. దీంతో చంద్రబాబు, పవన్, బీజేపీ జట్టు కట్టి జగన్ ను గత ఎన్నికల్లో ముంచేశారు. అప్పట్లో చంద్రబాబు అరెస్టు ద్వారా జగన్ ఎంత పెద్ద తప్పిదం చేశారో తెలియడానికి ఎంతోకాలం పట్టలేదు. ఇప్పుడు జార?ండ్ లోనూ సోరెన్ అరెస్టు బీజేపీకి అలాంటి షాకే ఇచ్చింది. అంతిమంగా చంద్రబాబు ఎపిసోడ్ జార?ండ్ లో రిపీట్ అయినట్లయింది.

**ఆరోపణలు**

గతేడాది వరకూ ప్రభుత్వ వ్యతిరేకత ఎదుర్కొన్న సీఎం హేమంత్ సోరెన్ ఇప్పుడు తాజా ఫలితాలతో మరోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ రెండు పరిణామాల మధ్య ఏం జరిగిందన్నది ఆసక్తికరంగా మారింది. హేమంత్ సోరెన్, ఆయన పార్టీ జేఎంఎం సాధిస్తున్న విజయాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

## ఫార్మా సిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా,నవంబర్ 23, హైద్రబాద్ బ్యూరో :**



కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్లు చెప్పారు.కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యు), ఆర్ఎస్పీ, సీపీఐ (ఎంఎల్ %-% లిబరేషన్) తదితర పార్టీల నాయకుల ప్రతినిధి బృందం సీఎం ని సచివాలయంలో కలిసి ఒక వినతిపత్రాన్నిసమర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదన్న విషయాన్ని గుర్తుచేశారు.కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని చెప్పారు.సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేయడమే తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదని చెప్పారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు.భూ సేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు , సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , జూలకంటి రంగారెడ్డి గారితో పాటు ఇతర నాయకులు సీఎం ని కలిసిన వారిలో ఉన్నారు.



## ఇది ప్రజల విజయం
### ప్రియాంక గాంధీ

**టీ మీడియా, నవంబర్. 23,ఢిల్లీ:**



కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వయనాడ్‌లో భారీ విజయం సాధించారు. తన అభ్యర్థిపై ఏకంగా 4.04 లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిచారు. వయనాడ్ నుంచి మొదటిసారిగా పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసిన ప్రియాంక గాంధీ ఇలా భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ తన గెలుపుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తనపై చూపించిన విశ్వాసంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు.పార్లమెంటులో మీ తరఫున తన గళాన్ని విప్పుతానని పేర్కొన్నారు. తన ప్రచారం కోసం పనిచేసిన యూడీఎఫ్‌లోని సహచరులు, కేరళలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్ వద్రా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిదంటూ కొనియాడారు.



## ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై నివేదిక ఇవ్వాలి
### -మంత్రి దామోదర రాజనర్సింహ

**టీ మీడియా, నవంబర్. 23,హైదరాబాద్ :** తెలంగాణలో ఆసుపత్రుల్లో తనిఖీల కోసం పది బృందాలను ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 3లో..

## అదానీకి యూఎస్ సెక్యూరిటీ
### -ఎక్ఛేంజ్ కమిషన్ సమన్లు..

**టీ మీడియా, నవంబర్. 23,ఢిల్లీ:**అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీతో పాటు ఆయన మేనల్లుడు సాగర్‌కు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు జారీ చేసింది. సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులను పొందేందుకు 265 మిలియన్ డాలర్ల (రూ.2,200 కోట్లు) లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కమిషన్ కోరింది. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫామ్ నివాసానికి, అలాగే మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి సమన్లు పంపింది. ఈ నెల 21న న్యూయార్క్ ఈస్ట్రన్ కోర్టు నుంచి నోటీసులు పంపింది. సమన్లు అందుకున్న 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెప్పింది. అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ అమెరికన్ ఇన్వెస్టర్లను మోసం చేశారని, ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చినట్లు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆరోపించిన విషయం తెలిసిందే.



సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అమెరికాలో క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారు. గౌతమ్ అదానీపై విదేశీ లంచం, సెక్యూరిటీల మోసం, వైర్‌ఫ్రాడ్ కుట్ర, సంబంధిత అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. రెండు దశాబ్దాల్లో రెండు బిలియన్ డాలర్ల విలువైన సోలార్ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు అదానీ 250 మిలియన్ డాలర్లకుపైగా లంచం ఇచ్చినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ ఆరోపణలను ఖండించింది. కంపెనీ కార్యకలాపాలు అన్నిరంగాల్లో పారదర్శకత, నిబద్ధతను ప్రదర్శిస్తామని పేర్కొంది. వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులకు పూర్తిగా కట్టుబడి ఉండే చట్టాలను గౌరవించే సంస్థ అని పేర్కొంది.


# ఎన్నికల చిత్రాన్ని మార్చేసిన లడికీ-బహిన్ యోజన

- రికార్డు స్థాయిలో మహిళల ఓటింగ్

**టి మీడియా, నవంబరు 23,ముంబై:**
మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభంజనం సృష్టించింది. డబుల్ సెంచరీ సీట్లను దాటి.. రికార్డు క్రియేట్ చేసింది. ఇప్పటికే 223 సీట్లలో మహాయుతి లీడ్‌లో కొనసాగుతుంది. అటు మహావికాస్ అఘాడీ మాత్రం 52 సీట్లలోనే ఆధిక్యత ప్రదర్శిస్తోంది. మహాయుతి కూటమి ఘన విజయంతో నాయకులు, కార్యకర్తలంతా సంబరాల్లో మునిగిపోయారు.మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరిగింది. మహారాష్ట్రలో ఎన్నికల సందడి మొదలైన వెంటనే రాజకీయ పార్టీలు ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అనేక పథకాలు ప్రవేశపెడతామని వాగ్దానం చేసినా అందులో షిండే ప్రభుత్వం ప్రవేశపెట్టిన లాడ్లీ బహిన్ పథకం అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వం ఏర్పడితే.. ఈ లాడ్లీ బహిన్ యోజన అందులో ముఖ్యమైన పాత్ర పోషించనుంది. ఈ పథకంలో మహిళలకు ఎలాంటి సహాయం అందించడం జరుగుతుందో తెలుసుకుందాం. ఇది నిజంగా మహారాష్ట్ర ఎన్నికల చిత్రాన్ని మార్చిందా?

### లాడ్లీ బహిన్ యోజన

దేశ జీడీపీలో ముఖ్య భూమిక పోషిస్తున్న మహారాష్ట్రలో రాష్ట్ర పగ్గాలు ఏ పార్టీ చేపడుతుందో తేలిపోయింది. ఎన్నికల ప్రచార సమయంలో, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మహిళల కోసం ప్రారంభించిన లడ్కీ




బహిన్ యోజన గురించి చాలా చర్చ జరిగింది. మధ్యప్రదేశ్‌లోని లాడ్లీ బ్రాహ్మణ యోజన తరహాలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రారంభించారు. ఇందులో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.1,500 అందజేస్తున్నామని, మళ్లీ ప్రభుత్వం ఏర్పడితే ఈ మొత్తాన్ని రూ.1,500 నుంచి రూ.2,100కి పెంచుతామని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే హామీ ఇచ్చారు. అయితే ఈ పథకంలో ఐదు, ఆరో విడతల్లో మహిళలకు రూ.3,000 అందించారు. ఈ పథకం వార్షిక బడ్జెట్ రూ. 46,000 వేల కోట్లు.రాష్ట్రంలో మళ్లీ భారతీయ జనతా పార్టీ , శివసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే అందులో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని, నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఓట్ల శాతం పెరుగుదల నమోదవుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో 20 మంది దీని ద్వారా లబ్ధి పొందిన రాష్ట్ర మహిళలు శివసేన, బీజేపీ కూటమికి అనుకూలంగా ఓటు వేసినట్లు తెలుస్తోంది.

### రికార్డు స్థాయిలో మహిళల ఓటింగ్

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు భిన్నమైన రికార్డు సృష్టించారు. ఈసారి రాష్ట్రంలోని 6 కోట్ల 44 లక్షల 88 వేల 195 మంది ఓటర్లలో 3 కోట్ల 34 లక్షల 37 వేల 57 మంది పురుషులు, 3 కోట్ల 6 లక్షల 49 వేల 318 మంది మహిళలు ఓటు వేశారు. తొలిసారిగా మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో ఓటు వేశారు.

### అద్భుతం చేసిన లడ్కీ బహిన్ యోజన!

ఈసారి మహిళా ఓటర్ల సంఖ్య పెరగడానికి లడ్కీ బహిన్ యోజనే కారణమని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఈ పథకంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మహిళా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు, కర్ణాటక వంటి మహారాష్ట్రలో మహిళలకు నెలకు రూ. 3,000 ఇస్తామని ప్రతిపక్షాలు హామీ ఇచ్చాయి. మహారాష్ట్రలో ఇలాంటి ట్రెండ్స్ కనిపిస్తున్నాయి. దీని ప్రకారం, లడ్కీ బహిన్ యోజన మహాయుతి ఘన విజయంలో కీలక పాత్ర పోషించింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు.



## రికార్డును బద్దలుకొట్టిన ప్రియాంక గాంధీ

- 4,08,0036 ఓట్ల మెజార్టీతోగెలుపొందారు

**టి మీడియా, నవంబరు 23, వయనాడ్ :**
స్థానం నుంచి కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా భారీ మెజార్టీతో గెలిచారు. తన ప్రత్యర్థి సత్యన్ మొకేరిపైలి 4,08,0036 ఓట్ల మెజార్టీతో ఆమె గెలుపొందారు. అయితే ఆమె సోదరుడు రాహుల్ గాంధీ కంటే కూడా భారీ మెజార్టీతో ప్రియాంక గెలుపొందడం విశేషం. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో వయనాడ్ స్థానం నుంచి రాహుల్ పోటీ చేశారు. అప్పుడు రాహుల్ 3.64 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో ఇప్పుడు అదే స్థానం నుంచి ప్రియాంక పోటీ చేసింది. ఈ ఉప ఎన్నికల్లో ఆమె 4.08 లక్షల ఓట్ల మెజారిటీతో అన్న రికార్డును బద్దలు కొట్టింది.

## రిటైర్డ్ కార్మికులకు రూ.18.27 కోట్ల దీపావళి బోనస్..




**టీ మీడియా, నవంబర్. 23,హైదరాబాద్:**
సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో%ౖ% ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ స్కీమ్ (దీపావళి బోనస్) డబ్బులను విడుదల చేస్తున్నట్లు సింగరేణి సిఎండి ఎన్ బలరాం (శనివారం) తెలిపారు. ఈ నెల 27న వారి ఖాతాల్లో బోనస్ మొత్తాన్ని జమ చేస్తామని పేర్కొన్నారు.దీపావళి బోనస్ కింద 2,754 మంది రిటైర్డ్ కార్మికులకు ఒక్కొక్కరికి గరిష్టంగా రూ.93,750 చొప్పున మొత్తం రూ.18 కోట్ల 27 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు ఈ నెల 27న బోనస్ డబ్బును వారి ఖాతాల్లో జమ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.




## చిట్టీల పేరుతో కుచ్చుటోపీ

### -50 కోట్లతో పరారైన ఘనుడు

**టీ మీడియా, నవంబర్. 23,విజయనగరం :**జిల్లా భోగాపురంలో జరిగిన చిట్టీల మోసం ఉత్తరాంధ్రలో పెద్దఎత్తున కలకలం రేపుతుంది. జిల్లాలో అనధికార చిట్టీల మోసాలు నిత్యం ఎక్కడో ఒక చోట కొనసాగుతూనే ఉన్నాయి. ఎవరికి వారే దొరికినకాడికి దోచుకొని పరారవుతున్నారు. అనధికార చిట్టీల మోసాల బారిన పడి చిరు, మధ్యతరగతి ప్రజలు మోసపోతున్నా పోలీసులు వాటిని అరికట్టడంలో విఫలమవుతూనే ఉన్నారు. చిట్టీల నిర్వాహకులు విచ్చలవిడిగా వ్యాపారాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నా పోలీసులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. చిట్టీల నిర్వాహకులు అనధికార చిట్టీల వ్యాపారం చేస్తున్నారని పోలీసులకు తెలిసినా ముందస్తు చర్యలు చేపట్టకపోవడం మోసాలకు కారణంగా తెలుస్తుంది. ఈ క్రమంలోనే విజయనగరం జిల్లాలో వెలుగులోకి వచ్చిన చిట్టీల మోసం కలకలం రేపుతుంది. భోగాపురంకి చెందిన తిరుమరెడ్డి మురళీ అనే ఓ వడ్డీ వ్యాపారి చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడి సుమారు యాభై కోట్ల మేర కాజేసి పరారయ్యాడు. మురళీ గత ఇరవై ఏళ్లుగా వడ్డీలు, చిట్టీల వ్యాపారం చేస్తున్నాడు. మొదట్లో పది మందితో ప్రారంభమైన చిట్టీల వ్యాపారం తక్కువ సమయంలోనే భారీ ఎత్తుకు చేరుకుంది. మురళీ అందరితో కలిసిమెలిసి ఉంటూ నమ్మకంగా వ్యవహరిస్తూ తన అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరించాడు. ఇతని కస్టమర్లలలో చిన్నకారు రైతుల నుండి వ్యాపారులు, ఉద్యోగులతో పాటు రాజకీయ నాయకులు కూడా ఉన్నారు. మొదట్లో నిబంధనల ప్రకారం సమయానికి కస్టమర్లకు డబ్బులు తిరిగి చెల్లించేవాడు. దీంతో ఇతని పై నమ్మకం కూడా బాగానే పెరిగింది.అలా కస్టమర్ల సంఖ్య కూడా వందలకు చేరింది. వ్యాపారం కూడా సుమారు యాభై కోట్లకి పైగానే చేరింది. ఈ చిట్టీల వ్యాపారంతో పాటు అధిక వడ్డీలు ఆశచూపేవాడు. మూడు నుండి ఐదు రూపాయలు వడ్డీ ఇస్తానని ఆశ చూపడంతో కస్టమర్లు కూడా ఆశపడి చిట్టీలు పాడి మురళీకే వడ్డీకి ఇచ్చేవారు. అయితే ఇటీవల కాలంలో పాడిన చిట్టీల డబ్బులు ఇవ్వడం కొంత ఆలస్యం చేస్తూ వస్తున్నాడు. వడ్డీలు సైతం చెల్లించడం ఆపేశాడు. మురళీ వ్యవహారశైలి పై అనుమానం వచ్చిన పలువురు కస్టమర్లు ఇంటికి వెళ్లి నిలదీశారు. అలా కస్టమర్ల నుండి ఒత్తిడి పెరగడంతో ఈ నెల20న అర్థరాత్రి కుటుంబంతో ఊరు వదిలి ఉడాయించాడు. తెల్లవారు ఉదయం కస్టమర్లు ఇంటికి వెళ్లి చూసేసరికి ఇల్లు అంతా ఖాళీగా కనిపించింది. దీంతో భాదితులు తాము మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## నిలోఫర్‌లో శిశువు అపహరణ

**టీ మీడియా, నవంబర్. 23,హైదరాబాద్ :**నగరంలోని నీలోఫర్ ఆస్పత్రిలో నెల రోజుల వయసున్న పసికందును గుర్తు తెలియని మహిళ కిడ్నాప్ చేసింది. ఈ ఘటన కలకలం రేపింది.. జహీరాబాద్‌కు చెందిన హసీనా బేగం, గఫర్ దంపతులకు నెల రోజుల క్రితం బాబు జన్మించాడు. పసికందుకు జాండీస్ (కామెర్ల వ్యాధి) రావడంతో చికిత్స నిమిత్తం.. దంపతు హైదరాబాద్ నగరంలోని నీలోఫర్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యం కోసం నిలోఫర్ హాస్పిటల్ లో చిన్నారి తల్లి హసీనా బేగం, అమ్మమ్మ ఉన్నారు.ఈ క్రమంలో గుర్తుతెలియని ఓ మహిళ వాళ్లు ఉన్న దగ్గరికి వచ్చింది.. ఆస్పత్రి సిబ్బంది అంటూ వారికి చెప్పింది. ఆ తర్వాత చిన్నారిని ఎత్తుకున్న ఆ మహిళ.. చికిత్స కోసం తీసుకెళు న్నట్లు బాబును తీసుకెళ్లింది. ఎంతసేపటికీ బాబును తీసుకురాకపోవడంతో వారికి అనుమానం వచ్చింది. ఆస్పత్రి మొత్తం వెతికినా బాబు, ఆ మహిళ కనిపించలేదు. దీంతో బోరున ఏడ్చుకుంటూ పరుగులు పెట్టారు..ఆ తర్వాత బాబును ఎత్తుకెళ్లారంటూ తల్లి హసీనా నాంపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. చిన్నారి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే.. ఆస్పత్రిలో భద్రతా వైఫల్యం కారణంగానే కిడ్నాప్ చేశారని పసికందు తల్లి ఆరోపిస్తోంది..

## బీజేపీ విషయంలో వైసీపీ వ్యూహం మారుతుందా..?

- ఏపీ పాలిటిక్స్‌లో ఆసక్తికర చర్చ

**టీ మీడియా, నవంబర్. 23,అమరావతి:**


ఎన్నికల ఫలితాల తరువాత బీజేపీ విషయంలో వైసీపీ వెర్షన్ మారుతుందా..? ఏపీలో అధికారాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకున్న నేపథ్యంలో వైసీపీ ఇప్పటికైనా తన పొలిటికల్ స్టాండ్ మార్చుకుంటుందా..? అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ బీజేపీకి వెన్ను దన్నుగా నిలిచింది.. పొత్తు లేకున్నా పొత్తులో ఉన్నట్లే అన్ని బిల్లులకు వెనుక ముందు ఆలోచించకుండా మద్దతు ఇచ్చింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజకీయాలతో సంబంధం లేదని పరిపాలన పరమైన అంశాల్లో మద్దతు ఇస్తామని జగన్ పదేపదే చెప్తూ వచ్చారు. విశాఖపట్నం వేదికగా జరిగిన బహిరంగ సభలో సైతం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇదే అంశాన్ని స్పష్టంగా ప్రకటించారు. అయితే ఎన్నికలకు సమయం దగ్గర పడే కొద్ది ఏపిలో పరిణామాలు మారిపోవడం.. పొత్తులపై దాదాపు స్పష్టత రావడంతో చివరిగా పొత్తులో మూడు పార్టీలు (టీడీపీ, జనసేన, బీజేపీ) కలిసి కూటమిగా అడుగులు వేశాయి. దీంతో ఏపీలో అనూహ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా వైసీపీ కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం కావలసి వచ్చింది. అయితే, శాసనసభలో దాదాపు పట్టు కోల్పోయిన వైసీపీకి అటు పెద్దల సభల్లో మాత్రం ఎక్కడా తన ప్రాభావం తగ్గలేదు. ముఖ్యంగా అటు మండలి ఇటు రాజ్య సభలో తన పట్టును కొనసాగిస్తూ వచ్చింది. అయితే, మండలిలో కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పెద్దల సభలో పోరాటం చేస్తున్న వైసీపీ ఇప్పుడు రాజ్యసభలో ఎలా వ్యవహరిస్తుంది.. అన్నది రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది.ఇదిలా ఉంటే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పుడు జరగబోయే పార్లమెంటు సమావేశంలో తమ వానిని బలంగా వినిపిస్తామని స్పష్టం చేస్తోంది.. ప్రధానంగా ఏపీలో నెలకొన్న తాజా పరిణామాలు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంటు వేదికగా ప్రస్తావిస్తామని వైసీపీ స్పష్టం చేసింది. ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ అయిన ఎంపీలకు.. ఇదే దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులను పార్లమెంట్లో ప్రస్తావించడంతో పాటుగా రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం, ప్రత్యేక హోదా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ, సోషల్ మీడియా పేరుతో వేధింపులకు దిగిన అంశాలను పార్లమెంటు వేదిక ఎండగడతామని స్పష్టం చేసింది.. ఇక వాటితో పాటుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న వక్ఫ్ బిల్లుకు సంబంధించిన అంశాన్ని సైతం పార్లమెంట్లో ప్రస్తావిస్తామని.. ఆమోదం తెలిపే ప్రసక్తి లేదని వైసిపి స్పష్టం చేస్తోంది.. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలకు సంబంధించిన అంశాలను పార్లమెంట్లో ప్రస్తావించడంతోపాటుగా ఏపీకి సంబంధించిన ప్రయోజనాలే లక్ష్యంగా అడుగులు వేస్తామని ప్రకటించింది.తాజా పరిణామాల నేపథ్యంలో వైసీపీ స్పష్టంగా ఈ అంశాలపైన తమ వాణిని వినిపిస్తామని చెప్తున్నా.. ఏపీలో టీడీపీ తమ ప్రత్యర్థిని భావిస్తున్న వైసీపీ.. బిజెపితో సఖ్యత విషయంలో ఎన్నికల ఫలితాల తర్వాత ఎదురవుతున్న పరిణామాలు ఇబ్బందికరంగానే మారాయి. తాజాగా పార్లమెంటులో ఆయా బిల్లులకు వ్యతిరేకంగా వైసీపీ తమ వాణిని వినిపించినా లేదా ప్రత్యేక హోదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, వక్ఫ్ బిల్లు, సోషల్ మీడియా కేసులు లాంటి అంశాలను ప్రస్తావించినా.. కూడా బిజెపికి వ్యతిరేకంగా గొంతు ఎత్తినట్లే అవుతుంది. కాబట్టి బయట ప్రకటన చేసినట్లు పార్లమెంటు వేదికగా వైసీపీ ఎంపీలు తమ నిరసన గళాన్ని వినిపిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## ఘోర రోడ్డు ప్రమాదం..

### ఏడుగురు దుర్మరణం..

**టీ మీడియా,నవంబర్ 23,అనంతపురం :**



కూలీ పనుల కోసం తెల్లవారుజామున ఎప్పుడో లేచి వారంతా పొలానికి వెళ్లారు. పొలం పనులు ముగించుకొని ఆటోలో ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో మరికాసేపట్లో ఇంటికి చేరుకుంటారనగా.. ఆర్టీసీ బస్సు రూపంలో కూలీలను మృత్యువు కబళించింది. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిపల్లి క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు, ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు చనిపోగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. అనంతపురం నుంచి హైదరాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సు.. తిమ్మంపేట వద్ద అరటి తోటలో కూలి పనులు ముగించుకొని ఆటోలో తిరిగి వస్తుండగా.. తలకాసి పల్లి క్రాస్ వద్ద వేగంగా వచ్చి ఢీకొంది.పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన కూలీలు తెల్లవారుజామున అరటి తోటలో పనికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనగా ఆర్టీసీ బస్సు రూపంలో మృత్యువు కూలీల బతుకులను ఛిద్రం చేసింది.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించారు. ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ%ౖ% బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం ప్రభుత్వాసుపత్రికి వచ్చి బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో గాయపడ్డ నలుగురిని మెరుగైన చికిత్స కోసం అధికారులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## కొత్త ముఖ్యమంత్రి ఎవరు?

- ఏక్‌నాథ్‌షిండే నిర్ణయంపై ఉత్కంఠ

**టీ మీడియా,నవంబర్ 23,ముంబై :**


మహారాష్ట్రలో మహాయుతి కూటమి మహా ప్రభంజనం సృష్టించింది. మహాయుతి వేసిన రెండు బ్రహ్మాస్త్రాలు ఇండియా కూటమి నిలబడలేకపోయింది. మహారాష్ట్రలో మహాయుతి కూటమి డబుల్ సెంచరీ సీట్లు దాటి.. రికార్డు క్రియేట్ చేసింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా వెలువడుతున్నాయి. మహారాష్ట్ర ప్రజలు మహాయుతికి అనుకూలంగా ఓటు వేశారు. బీజేపీ అత్యధిక స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇంతకీ మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ఎవరు? దీనిపై చర్చ జరుగుతోంది. దీనిపై బీజేపీ నేత ప్రవీణ్ దారేకర్ స్పందించారు. రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ అవుతారని ప్రవీణ్ దరేకర్ జోస్యం చెప్పారు.మహారాష్ట్ర ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మహాయుతి కూటమిలో సీఎం పదవి కోసం పోటీ మొదలయ్యింది. 120కి పైగా సీట్లు సాధించిన తమకే ముఖ్యమంత్రి పదవి కావాలని బీజేపీ నేతలు పట్టుబడుతున్నారు. ముంబైలో ఫడ్నవీస్ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ఫడ్నవీస్‌నే సీఎం చేయాలన బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫడ్నవీస్ సీఎం అవుతారని అన్నారు బీజేపీ నేత ప్రవీణ్ దారేకర్ . అయితే ఏక్‌నాథ్‌షిండే తీసుకునే నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల ప్రచారంలో షిండే నే సీఎం అభ్యర్థి అని బీజేపీ నేతలు ప్రకటించారని, అందుకే ఆయనే మరోసారి సీఎం అవుతారని శివసేన నేతలు స్పష్టం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయంలో షిండేదే కీలక పాత్ర.. మరాఠా ఓటు బ్యాంక్‌ను మహాయుతి కూటమి వైపు తిప్పడంలో షిండే కీలకపాత్ర పోషించారు. అంతేకాకుండా మరాఠా రిజర్వేషన్ల పోరాట సమితి నేత మనోజ్ ఝరాంగి ప్రభావం తమ కూటమి వైపు పడకుండా వ్యూహాన్ని రచించారు షిండే. వాస్తవానికి ఎన్నికల కంటే ముందే షిండేను సీఎం చేసి మహా వికాస్ అఘాడి కూటమిపై బీజేపీ గుగ్లీ ప్రయోగించింది. మరాఠా ఓటు బ్యాంక్‌తో పాటు శివసేన ఉద్ధవ్ వర్గాన్ని బలహీనపర్చడంలో షిండే కీలక పాత్ర పోషించారు.ఎన్నికల ఫలితాలపై ప్రతిపక్షాలు మరోలా స్పందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యర్థులు తరచూ విమర్శిస్తుంటారు. అసూయపడడం ద్వేషం కానీ ఓటర్లు నిశ్శబ్దంగా ఓటు వేశారని ప్రవీణ్ దారేకర్ తెలిపారు. లోక్‌సభలో జరిగిన పొరపాటు ఇప్పుడు సరిదిద్దుకున్నట్లు కనిపిస్తుంది.లోక్ సభ తప్పు చేసిందని ప్రజలు విచారం వ్యక్తం చేశారు. లోక్‌సభలో నరేంద్ర మోదీకి మద్దతివ్వడంలో ప్రజలు వెనుకబడ్డారని గ్రహించారని ప్రవీణ్ దారేకర్ అన్నారు. గత రెండున్నరేళ్లలో మహాకూటమి ప్రభుత్వం ఏం చేసింది. ప్రజలు ఆయనకు మద్దతు పలికారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు. అభివృద్ధి చేశారు. అందుకే ప్రజలు తిట్టేవారి వెంట వెళ్లరని ప్రవీణ్ దారేకర్ అన్నారు.మరోవైపు, శివసేన ఠాక్రే ఎంపీ సంజయ్ రౌత్‌పై ప్రవీణ్ దారేకర్ విమర్శలు గుప్పించారు. సంజయ్ రౌత్ విమానాన్ని ఇప్పుడు నేలపై దింపాలి. దుర్వినియోగం వల్ల మాత్రమే విజయం లేదు. గ్రౌండ్ రియాలిటీ అర్థం చేసుకోవాలి. ప్రజలు అభివృద్ధికి అనుకూలంగా ఓట్లు వేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ పిలుపునిచ్చిన మత యుద్ధం. అందుకు 'మనమంతా ఒక్కటే' అనే నినాదానికి జనం పెద్దఎత్తున ఆమోదం తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వం వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావించారు. అందుకే ప్రజలు ఈ ఓటు వేశారని ప్రవీణ్ దరేకర్ అన్నారు.

## ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై నివేదిక ఇవ్వాలి

**-మంత్రి దామోదర రాజనర్సింహ**



**టీ మీడియా, నవంబర్. 23,హైదరాబాద్ :** తెలంగాణలో ఆసుపత్రుల్లో తనిఖీల కోసం పది బృందాలను ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫైర్ సేఫ్టీ మెజర్స్ పై మంత్రి దామోదర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని ఓ దవాఖానలో ఫైర్ యాక్సిడెంట్ జరిగి పిల్లలు చనిపోయిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖాన్లలో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేసి, నివేదిక తయారు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని, ఈ బృందాలు తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్ద హాస్పిటళ్లలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు.

## మత కల్లోలాలు సృష్టించేందుకే దాడులు

**-ఎంపీ డీకే అరుణ**



**టీ మీడియా, నవంబర్. 23,హైదరాబాద్ :** మత కల్లోలాలు సృష్టించేందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. షాద్ నగర్ ఫరక్ నగర్ లో వివేకానంద కాలనీ బసవన్న దేవాలయ ఆవరణలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శివలింగాన్ని ఎత్తుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ౖ% దేవాలయాలపై దాడులు చేయడం వికృతమైన చర్యలని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గుర్తు తెలియని దుండగులు శివుని ప్రతిష్టను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని అన్నారు.దాడుల నివారణలో ప్రభుత్వం విఫలం..దాడుల నివారణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ అరుణ కోరారు. ప్రతి గుడి దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దేవాలయాలకు రక్షణ కల్పించాలని, అదేవిధంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ళ వెంకటేష్, కాసోజు శివ, ఆకుల ప్రదీప్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్న కాళేశ్వరంకు

# రూ.571 కోట్లు

**-మంత్రులు ఉత్తమ్, దుద్దిళ్ళ**

**-రెండేళ్లలో 45 వేల ఎకరాలకు సాగునీరు**

**టీ మీడియా, నవంబర్. 23,మల్హర్ రావు:**మంథని శాసనసభ నియోజకవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75 శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అరటీఎంసీ నీటిని సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు. గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుందన్నారు. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది.
మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుందని తెలిపారు.కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి. ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారని పేర్కొన్నారు.వరదకు తెగిపోయిన రుద్రారం చెర్వు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయమీ, రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శ్రీరాంసాగర్ నీటితో 28 వేల ఎకరాల ఆయకట్టు ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. డి-83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయని, అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది. కాలక్రమేణా మైనర్లలో పూడిక చేరడం లాంటి పలుకారణాల వల్ల నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందడం లేదన్నారు. గుండారం చెరువు నుంచి మైనర్ల చివరి వరకు మరమ్మతులు జరిపి నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు శ్రీరాంసాగర్ ఇంజనీర్లను ఆదేశించారు.